# ఆదికాండము 28 వ అధ్యాయము

## ఇస్సాకు యాకోబును పద్దనరాముకు పంపుట

ఇస్సాకు యాకోబును పిలిపించి–నీవు కనాను కుమార్తెలలో ఎవతెను వివాహము చేసికొనకూడదు. 2 నీవు లేచి పద్దనరాములో
నున్న నీ తల్లికి తండ్రియైన బెతూయేలు ఇంటికి వెళ్లి అక్కడ నీ తల్లి సహోదరుడగు లాబాను కుమార్తెలలో ఒకదానిని వివాహము చేసి
కొనుమని యతనికి ఆజ్ఞాపించి 3–సర్వశక్తిగల దేవుడు నిన్ను ఆశీర్వదించి నీవు అనేకజనములగునట్లు నీకు సంతానాభి వృద్ధి కలుగజేసి
నిన్ను విస్తరింపజేసి నీవు పరవాసివైన దేశమును అనగా దేవుడు అబ్రాహాముకిచ్చిన దేశమును నీవు స్వాస్థ్యముగా చేసికొనునట్లు
4 ఆయన నీకు, అనగానీకును నీతోకూడ నీ సంతానమునకును అబ్రాహామునకు అనుగ్రహించిన ఆశీర్వాదమును దయచేయునుగాక
అని అతని దీవించి 5 యాకోబును పంపివేసెను. అతడు పద్దనరాములోనున్న సిరియావాడగు బెతూయేలు కుమారుడును, యాకోబు
ఏశావుల తల్లియగు రిబ్కా సహోదరుడునైన లాబానునొద్దకు వెళ్లెను.

**Chapter 28** : ***Isaac sends Jacob to Padan-aram.*** 28:1 And Isaac called Jacob, and blessed him, and charged him, and said unto him, Thou shalt not take a wife of the daughters of Canaan. 28:2 Arise, go to Padan-aram, to the house of Bethuel thy mother's father; and take thee a wife from thence of the daughters of Laban thy mother's brother. 28:3 And God Almighty bless thee, and make thee fruitful, and multiply thee, that thou mayest be a multitude of people; 28:4 And give thee the blessing of Abraham, to thee, and to thy seed with thee; that thou mayest inherit the land wherein thou art a stranger, which God gave unto Abraham. 28:5 And Isaac sent away Jacob: and he went to Padan-aram unto Laban, son of Bethuel the Syrian, the brother of Rebekah, Jacob's and Esau's mother.

## ఇష్మాయేలు కుమార్తె మహలతుతో ఏశావు పెండ్లి

6 ఇస్సాకు యాకోబును దీవించి, పద్దనరాములో పెండ్లిచేసికొని వచ్చుటకై అతని నక్కడికి పంపెననియు, అతని దీవించినప్పుడు–నీవు
కనాను దేశపు కుమార్తెలలో ఎవరిని పెండ్లి చేసికొనవద్దని అతనికి ఆజ్ఞాపించెననియు 7 యాకోబు తన తలిదండ్రుల మాట విని
పద్దనరామునకు వెళ్లిపోయెననియు ఏశావు తెలిసికొనినప్పుడు, 8 ఇదిగాక కనాను కుమార్తెలు తన తండ్రియైన ఇస్సాకునకు ఇష్టురాండ్రు
కారని ఏశావునకు తెలిసినప్పుడు 9 ఏశావు ఇష్మాయేలునొద్దకు వెళ్లి, తనకున్న భార్యలుగాక అబ్రాహాము కుమారుడైన ఇష్మాయేలు
కుమార్తెయు నెబాయోతు సహోదరియైన మహలతును కూడ పెండ్లి చేసికొనెను.

***Esau marries the daughter of Ishmael.*** 28:6 When Esau saw that Isaac had blessed Jacob, and sent him away to Padan-aram, to take him a wife from thence; and that as he blessed him he gave him a charge, saying, Thou shalt not take a wife of the daughters of Canaan; 28:7 And that Jacob obeyed his father and his mother, and was gone to Padan-aram; 28:8 And Esau seeing that the daughters of Canaan pleased not Isaac his father; 28:9 Then went Esau unto Ishmael, and took unto the wives which he had Mahalath the daughter of Ishmael Abraham's son, the sister of Nebajoth, to be his wife.

## యాకోబు స్వప్నము

10యాకోబు బెయేర్షెబానుండి బయలుదేరి హారానువైపు వెళ్లుచు 11 ఒకచోట చేరి ప్రొద్దు గ్రుంకినందున అక్కడ ఆ రాత్రి
నిలిచిపోయి, ఆ చోటి రాళ్లలో ఒకటి తీసికొని తనకు తలగడగా చేసికొని, అక్కడ పండు కొనెను. 12 అప్పుడతడు ఒక కల కనెను.
అందులో ఒక నిచ్చెన భూమిమీద నిలుపబడియుండెను; దాని కొన ఆకాశమునంటెను; దానిమీద దేవుని దూతలు ఎక్కుచు దిగుచు
నుండిరి. 13 మరియు యెహోవా దానికి పైగా నిలిచి–నేను నీ తండ్రియైన అబ్రాహాము దేవుడను ఇస్సాకు దేవుడైన యెహోవాను; నీవు
పండుకొని యున్న యీ భూమిని నీకును నీ సంతానమునకును ఇచ్చెదను. 14 నీ సంతానము భూమిమీద లెక్కకు ఇసుక రేణువుల వలె
నగును; నీవు పడమటి తట్టును తూర్పు తట్టును ఉత్తరపు తట్టును దక్షిణపు తట్టును వ్యాపించెదవు, భూమియొక్క వంశములన్నియు
నీ మూలముగాను నీ సంతానము మూలముగాను ఆశీర్వదింప బడును. 15 ఇదిగో నేను నీకు తోడైయుండి, నీవు వెళ్లు ప్రతి స్థలమందు
నిన్ను కాపాడుచు ఈ దేశమునకు నిన్ను మరల రప్పించెదను; నేను నీతో చెప్పినది నెరవేర్చువరకు నిన్ను విడువనని చెప్పగా

***Jacob's vision.*** 28:10 And Jacob went out from Beer-sheba, and went toward Haran. 28:11 And he lighted upon a certain place, and tarried there all night, because the sun was set; and he took of the stones of that place, and *put* them for his pillows, and lay down in that place to sleep. 28:12 And he dreamed, and behold a ladder set up on the earth, and the top of it reached to heaven: and behold the angels of God ascending and descending on it. 28:13 And, behold, the LORD stood above it, and said, I *am* the LORD God of Abraham thy father, and the God of Isaac: the land whereon thou liest, to thee will I give it, and to thy seed; 28:14 And thy seed shall be as the dust of the earth, and thou shalt spread abroad to the west, and to the east, and to the north, and to the south: and in thee and in thy seed shall all the families of the earth be blessed. 28:15 And, behold, I *am* with

thee, and will keep thee in all *places* whither thou goest, and will bring thee again into this land; for I will not leave thee, until I have done *that* which I have spoken to thee of.

## ఆ స్థలమునకు బేతేలను పేరు

16 యాకోబు నిద్ర తెలిసి-నిశ్చయముగా యెహోవా ఈ స్థలమందున్నాడు; అది నాకు తెలియక పోయెననుకొని 17 భయపడి-
ఈ స్థలము ఎంతో భయంకరము. ఇది దేవుని మందిరమే గాని వేరొకటికాదు; 18 పరలోకపు గవిని ఇదే అనుకొనెను. తెల్లవారినప్పుడు
యాకోబు లేచి తాను తలగడగా చేసికొనిన రాయితీసి దానిని స్తంభముగా నిలిపి దాని కొనమీద నూనె పోసెను. 19 మరియు అతడు
ఆ స్థలమునకు బేతేలను (పరలోక మందిరము) పేరు పెట్టెను. అయితే మొదట ఆ ఊరి పేరు లూజు.

***The stone of Beth-el.*** 28:16 And Jacob awaked out of his sleep, and he said, Surely the LORD is in this place; and I knew *it* not. 28:17 And he was afraid, and said, How dreadful *is* this place! this is none other but the house of God, and this *is* the gate of heaven. 28:18 And Jacob rose up early in the morning, and took the stone that he had put *for* his pillows, and set it up *for* a pillar, and poured oil upon the top of it. 28:19 And he called the name of that place Bethel: but the name of that city *was called* Luz at the first.

## పదియవ వంతు చెల్లించెదనని మ్రొక్కు.

20 అప్పుడు యాకోబు నేను తిరిగి నా తండ్రి యింటికి క్షేమముగా వచ్చునట్లు దేవుడు నాకు తోడైయుండి, 21నేను వెళ్లుచు
న్న యీ మార్గములో నన్ను కాపాడి, తినుటకు ఆహారమును ధరించుకొనుటకు వస్త్రములను నాకు దయచేసిన యెడల యెహోవా నాకు
దేవుడై యుండును. 22 మరియు స్తంభముగా నేను నిలిపిన యీ రాయి దేవుని మందిరమగును; మరియు నీవు నా కిచ్చు యావత్తులో
పదియవ వంతు నిశ్చయముగా నీకు చెల్లించెదనని మ్రొక్కుకొనెను.

***Jacob's vow.*** 28:20 And Jacob vowed a vow, saying, If God will be with me, and will keep me in this way that I go, and will give me bread to eat, and raiment to put on, 28:21 So that I come again to my father's house in peace; then shall the LORD be my God: 28:22 And this stone, which I have set *for* a pillar, shall be God's house: and of all that thou shalt give me I will surely give the tenth unto thee.